క్లుప్తంగా

రుణాలతోనే ఆర్థిక స్వావలంబన



డొంకేశ్వర్(ఆర్మూర్): బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాలతోనే మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సాయాగౌడ్ అన్నారు. మంగళవారం డీఆర్‌డీవో కార్యాలయంలో జిల్లా సమాఖ్య సమావేశం నిర్వహించి మాట్లాడారు. బ్యాంకు లింకేజీ ద్వారా ఈ ఏడాది రూ.1,228 కోట్ల రుణాలకు గాను రూ.503 కోట్లు గ్రౌండింగ్ జరిగిందన్నారు. అలాగే స్త్రీనిధిలో రూ.211కోట్లకు రూ.78కోట్లు గ్రౌండింగ్ అయ్యిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్త్రీశక్తి కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని, మహిళా సంఘాలకు విరివిగా రుణాలు, యూనిట్లు అందించి ప్రోత్సహించాలని సూచించారు. ఏపీడీ రవీందర్, జిల్లా సమాఖ్య అధ్యక్షులు రాధ, తదితరులున్నారు.

రుణమాఫీ అమలు చేయాలి



ఆర్మూర్: రాష్ట్రంలోని రైతులందరికీ బేషరతుగా వ్యవసాయ రుణాలు మాఫీ చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య డిమాండ్ చేశారు. ఆర్మూర్ ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని యథాతథంగా అమలు చేస్తూ రేషన్ కార్డు లాంటి నిబంధనలను తొలగించి రుణమాఫీ చేయాలన్నారు. అదేవిధంగా రైతు భరోసా నిధులను సైతం వెంటనే విడుదల చేయాలన్నారు. ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణగౌడ్, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు బాబురావు, సహాయ కార్యదర్శి దేవన్న తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

వేల్పూర్: పడగల్ గ్రామంలో మంగళవారం రుణమాఫీ కోసం రైతుల నుంచి మండల వ్యవసాయాధికారి శృతి దరఖాస్తులు స్వీకరించారు. తెల్లరేషన్‌కార్డు లేని రుణమాఫీ పొందని రైతుల వివరాలు సేకరించారు. పడగల్, పోచంపల్లి గ్రామాలకు చెందిన సుమారు 300 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. ఏఈవోలు ప్రశాంత్, శ్యామ్ పాల్గొన్నారు.

వీడీసీ చేయూత

కమ్మర్‌పల్లి: అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తికి కమ్మర్‌పల్లి గ్రామాభివృద్ధి కమిటీ చేయూత అందించింది. వీడీసీ సభ్యుడు వడ్డే హన్మంతు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న వీడీసీ సభ్యులు మంగళవారం హన్మంతు ఇంటికి వెళ్లి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అధ్యక్షుడు రామస్వామి, ఉపాధ్యక్షుడు శివసరపు గణేష్, కోశాధికారి బుచ్చి మల్లయ్య, నిమ్మ రాజేంద్ర ప్రసాద్, సున్నం మోహన్ తదితరులు పాల్గొన్నారు.

టై, బెల్టుల పంపిణీ

మాక్లూర్: చిన్నాపూర్‌లోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు మాజీ సర్పంచ్ లక్ష్మీగంగారెడ్డి మంగళవారం టై, బెల్టులు పంపిణీ చేశారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు..

వేల్పూర్: జాన్కంపేట్‌లో నలుగురు బాధితులకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు సొడ రమేశ్, సొడ చందన్, కే.శ్రీనివాస్‌రెడ్డి, జి.సత్యంరెడ్డి, టి.శేఖర్, జూల యోసేపు, గంగాధర్, మహిపాల్ పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని తెలుగు మీడియం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌బీఎస్‌కే వైద్యులు రూబీనా ఆరు నుంచి పదవ తరగతి విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. దృష్టి లోపాలు ఉన్న విద్యార్థులకు చికిత్స కోసం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి సిఫారసు చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సోయా పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు



బోధన్‌రూరల్: చిన్నమావంది, పెద్దమావంది, కల్దుర్కి, శ్రీనివాసనగర్ గ్రామ శివారులో ప్రాంతీయ చెరుకు, వరి పరిశోధన కేంద్రం(రుద్రూర్) శాస్త్రవేత్తలు కృష్ణ చైతన్య, దినేష్, నరేందర్‌లు సోయాబీన్ పంటను మంగళవారం పరిశీలించారు. సోయాపంటలో తెగుళ్లను గుర్తించి నివారణకు వాడాల్సిన మందులపై రైతులకు అవగాహన కల్పించారు.

ధీరవనిత చాకలి ఐలమ్మ

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని మంగళవారం జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల నిర్వహించారు. ఆమె చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, వక్తలు మాట్లాడుతూ.. అన్యాయంపై దొరలు, పెత్తందార్లకు వ్యతిరేకంగా పోరాడిన ధీరవనిత ఐలమ్మను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా, బానిస సంకెళ్ల విముక్తి కోసం ఆమె పోరాడారని గుర్తు చేశారు. మహిళా చైతన్యానికి ప్రతీక ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణాకు ఆమె చేసిన సేవలను గుర్తు చేశారు. – సాక్షి నెట్‌వర్క్



డొంకేశ్వర్‌లో ఐలమ్మకు నివాళులర్పిస్తున్న రజక సంఘం నేతలు



మాక్లూర్ మండలం కల్లెడిలో.. బీజేవైఎం నేతలు



నందిపేటలో.. రజక సంఘం సభ్యులు



బోధన్ పట్టణ కేంద్రంలో ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రజక ఐక్యవేదిక పట్టణ ప్రతినిధులు



ఆర్మూర్ పట్టణంలో..



కోటగిరి మండల కేంద్రంలో...



వేల్పూర్‌లో..



రెంజల్లలో..



బాల్కొండలో.. రజక సంఘం సభ్యులు



సాలూరలో.. రజక సంఘం ప్రతినిధులు, గ్రామ పెద్దలు



చందురులో.. రజక సంఘం నాయకులు



ఎడపల్లిలో ..



మోస్రా మండల కేంద్రంలో కొవ్వొత్తులతో ప్రదర్శన



రుద్రూర్‌లో ..

విద్యార్థుల సామర్థ్యాల గుర్తింపు పరీక్ష



హసాకొత్తూర్‌లో పరీక్షల నిర్వహణను పరిశీలిస్తున్న ఎంఈవో, నోడల్ అధికారి



మామిడిపల్లిలో పరీక్షను పరిశీలిస్తున్న ఎంఈవో రాజ గంగారాం, సెక్టోరియల్ అధికారులు

కమ్మర్‌పల్లి: విద్యా ప్రగతి అంశాల పరిశీలన కోసం చేపట్టిన నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే(న్యాస్‌కు సంబంధించిన ప్రారంభ పరీక్షను మంగళవారం నిర్వహించారు. ప్రత్యేకంగా మూడు, ఆరు, తొమ్మిదవ తరగతుల విద్యార్థులలో సామర్థ్యాలను గుర్తించడానికి ఈ పరీక్షను విద్యాశాఖ నవంబర్ నెలలో నిర్వహించనుంది. మంచి ఫలితాలను తీసుకురావడానికి జిల్లాలో విద్యార్థులను సమాయత్తం చేయడానికి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మూడు విడతలుగా న్యాస్ సమాయత్త పరీక్ష నిర్వహిస్తున్నారు. దీంట్లో భాగంగానే మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో 3, 6, 9 తరగతులకు మొదటి సమాయత పరీక్షను నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి ఆంధ్రయ్య, మండల నోడల్ అధికారి గంగాధర్ ఆయా పాఠశాలల్లో పర్యటించి పరీక్షల నిర్వహణను పరిశీలించారు.

ఆర్మూర్ పరిధిలో..

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ పట్టణంతో పాటు మండలంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రైమరీ పాఠశాలల్లో 3, 6, 9వ తరగతి చదివే విద్యార్థులకు మంగళవారం నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే(న్యాస్) మాదిరి పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో రాజ గంగారాం మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సామర్థ్యాలను పరీక్షించడానికి నవంబరు నెలలో న్యాస్ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఫైనల్ పరీక్షకు విద్యార్థులను సన్నద్ధం చేయడానికి మూడు సార్లు మాదిరి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణను జిల్లా సెక్టోరియల్ అధికారి జీవన్, నోడల్ అధికారి వెంకట్ నర్సయ్య పరిశీలించారు.

పర్యావరణహిత గణపతులు

- బాల్కొండలో ఇరవై ఏళ్లుగా ఏర్పాటు చేస్తున్న పలు సంఘాల సభ్యులు

బాల్కొండ: మండల కేంద్రంలో పలు యువజన సంఘాల ఆధ్వర్యంలో మట్టి గణపతులను కొలిచి.. పర్యావరణాన్ని కాపాడుతున్నారు. మండల కేంద్రంలో పోచమ్మ గల్లీకి చెందిన నవయువ సేవా సమితి ఆధ్వర్యంలో 20 ఏళ్లుగా మట్టి గణపతినే ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఏడాది కూడా మట్టి గణపతిని ఏర్పాటు చేసి పూజిస్తున్నారు. నవ రాత్రులు ఈ యువజన సంఘం ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తుంటారు. మట్టి గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడాలని పలుమార్లు అవగాహన కార్యక్రమాలను కూడా నిర్వహించారు.

పదేళ్లుగా రైజర్స్ యూత్ ఆధ్వర్యంలో..

మండల కేంద్రంలోని ఆర్మూర్ గైనిలో స్థానిక రైజర్స్ యూత్ సభ్యులు పదేళ్లుగా మట్టి గణపతిని పూజిస్తున్నారు. స్థానిక కళాకారుడు దామోదర్‌తో ఈ ఏడాది మట్టి గణపతిని తయారు చేయించారు. అయోధ్యలో బాలరాముడి మాదిరిగా మట్టి గణపతిని తయారు చేయించి ప్రతిష్ఠించారు. మట్టి గణపతులను ఏర్పాటు చేయడం వల్ల పర్యావరణానికి దోహదం చేసిన వాళ్లమవుతామని అంటున్నారు.



నవయువ సేవా సమితి ఏర్పాటు చేసిన గణపతి



రైజర్స్ యూత్ మట్టి గణపతి

మండపాల్లో ప్రత్యేక పూజలు



రుద్రూర్ గణేశ్ మండపంలో కుంకుమార్చన చేస్తున్న భక్తులు



చందూర్ మహదేవ్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో..

రుద్రూర్: మండల కేంద్రంలోని సార్వజనిక్ గణేష్ మండలి, అంగడిబజార్ నవయుగ గణేష్ మండలి ఆధ్వర్యంలో మంగళవారం వినాయక మండపాల్లో సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. జై బోలో గణేష్ మహరాజ్‌కి జై అనే నినాదాలతో మండపాలు మారుమ్రోగాయి. శ్రీ చౌడేశ్వరి గణేష్ మండలి, నవయుగ గణేష్ మండలి వద్ద అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ఆర్మూర్ పట్టణంలో..

ఆర్మూర్‌టౌన్: పట్టణంతో పాటు మండలంలోని గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మామిడిపల్లిలోని శివాజీ యూత్ ఆధ్వర్యంలో, మేరు సంఘం, వరల్డ్, క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పలు మండపాల వద్ద అన్నదానం చేశారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన జిల్లా కాంగ్రెస్ నేతలు

మాక్లూర్: టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను మండలంలోని మాణిక్ భండార్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పురుషోత్తం హైదరాబాదులో కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం మండల నాయకులతో కలిసి శాలువాతో సన్మానించారు. సెన్సార్ బోర్డు మాజీ చైర్మన్ సుమన్, నగర కాంగ్రెస్ 9వ వార్డు ఇన్‌చార్జి పత్తి శోభన్‌కుమార్, సీనియర్ నాయకులు సురేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు

ఆర్మూర్ నాయకులు..

ఆర్మూర్: బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి సన్మానించారు. పీసీసీ మాజీ కార్యదర్శి ఖాందేష్ శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లింగాగౌడ్, మాజీ సర్పంచ్ కొంగి సదాశివ్, మాజీ కౌన్సిలర్ పూల నర్సయ్య, తదితరులున్నారు.



మహేశ్‌కుమార్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నేతలు

భారత జట్టుకు ఎంపికైన జిల్లా క్రీడాకారులకు సన్మానం



ఆర్మూర్‌టౌన్: ఏసియన్ యూనివర్సిటీ మహిళ సాఫ్ట్‌బాల్ పోటీలకు భారత జట్టుకు ఎంపికైన జిల్లా క్రీడాకారులు గుగులోత్ మమత, అజ్మీర ఇందు, లకావత్ రాణిలను జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ చైర్మన్ బద్దంలింగారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత జట్టుకు ముగ్గురు జిల్లా క్రీడాకారులు ఎంపిక కావడం సంతోషం ఉందని, భవిష్యత్తులో ఒలింపిక్స్ క్రీడల్లో పాల్గొనేలా జిల్లా క్రీడాకారులకు శిక్షణను ఇస్తామన్నారు. అక్టోబర్ 15 నుంచి 19 వరకు తైవాన్ దేశంలోని తైచుంగ్‌లో జరగనున్న 4వ ఏషియన్ యూనివర్సిటీ ఉమెన్ సాఫ్ట్‌బాల్ ఏషియా కప్–2024 పోటీలలో జిల్లా నుంచి ముగ్గురు క్రీడాకారులు పాల్గొనున్నట్లు తెలిపారు. జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వి ప్రభాకర్ రెడ్డి, మర్కంటి గంగా మోహన్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి మల్లేష్‌గౌడ్, సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శులు మర్కంటి సుజాత, చిప్ప నవీన్ పాల్గొన్నారు.

గజ ఈతగాళ్లను నిమజ్జన ప్రాంతంలో ఉంచాలి



రెంజల్(బోధన్): కందకుర్తి పుష్కరక్షేత్రంలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే ఘాట్ల వద్ద గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని ఎస్సై సాయన్న పుష్కరక్షేత్రం నిర్వాహకులకు సూచించారు. మంగళవారం ఘాట్లను సందర్శించి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. గోదావరి నదిలో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నందున స్థానిక జాలర్లను అందుబాటులో పెట్టాలన్నారు. భక్తులు నేరుగా నదిలో దిగి నిమజ్జనం చేయకుండా తెప్పల ద్వారా జాలర్లు నదిలోకి తీసుకెళ్లి ప్రక్రియను పూర్తి చేయించాలన్నారు. ఎంపీవో రఫీయోద్దిన్, కందకుర్తి గ్రామస్తులు ఉన్నారు.

కొనసాగుతున్న నీటి విడుదల

ఎడపల్లి(బోధన్): ఎడపల్లి మండలంలోని అలీసాగర్ రిజర్వాయర్ నుంచి మంగళవారం కూడా నీటి విడుదల కొనసాగుతోంది. నిజాంసాగర్ ప్రధాన కాలువకు వరదనీరు రావడంతో అలీ సాగర్ రిజర్వాయర్ పూర్తి లెవెల్‌కు చేరుకుంది. దీంతో అలీసాగర్ రిజర్వాయర్ ఒక గేటు ఎత్తి 400 క్యూసెక్కుల నీటిని ఇరిగేషన్ శాఖ అధికారులు దిగువకు వదులుతున్నారు.

బుద్దె రాజేశ్వర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు విరాళం



బోధన్: సాలూర మాజీ ఎంపీపీ బుద్దె సావిత్రి భర్త, సీనియర్ నేత, దివంగత బుద్దె రాజేశ్వర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు పార్టీలకతీతంగా గ్రామస్తులు ఇటీవల భూమి పూజ చేశారు. గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహం రాజేశ్వర్ ప్రాద్బలం, సహకారంతో ప్రతిష్ఠించారు.ఈ నేపథ్యంలో మంగళవారం గ్రామంలో నిర్వహించిన ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో రజక సంఘం తరపున రాజేశ్వర్ విగ్రహ ప్రతిష్ఠాపన కోసం రూ.10 వేల విరాళం అందించారు. రజక సంఘం గ్రామ ప్రతినిధులు మల్లెపూల లక్ష్మణ్, సంతోష్, గ్రామ పెద్దలు ఉన్నారు.

ఎంఈవోగా నాగనాథ్ బాధ్యతల స్వీకరణ

ఎడపల్లి(బోధన్): ఎడపల్లి ఎంఈవోగా నాగనాథ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. పీఆర్‌టీయూ ఎడపల్లి మండలాధ్యక్షుడు సాయిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్‌లు సన్మానించారు. ఎంఎన్‌వో సాయిలు, కాంప్లెక్స్ హెచ్‌ఎం వెంకటేశ్, ఎస్‌టీయూ జిల్లా నేత శ్రీకాంత్, తదితరులున్నారు.

ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

బోధన్‌రూరల్: గణేష్ ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్ రామాలయంలో, శ్రీ చక్రేశ్వర శివాలయంలో శ్రీ సార్వజనిక్ గణేషుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని పలు గణేష్ మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 17న పట్టణంలో నిర్వహించనున్న గణేష్ శోభ యాత్ర, నిమజ్జనం ఉత్సవాలను అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. శోభాయాత్ర, నిమజ్జనోత్సవంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు, అపశృతులు చోటుచేసుకోకుండా పోలీసులు, ఇతర అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ అంకు సంధ్య, శ్రీసార్వజనిక్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, నాయకులు శరత్‌రెడ్డి, హరికాంత్ చారి, మందర్న రవి, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



శ్రీ చక్రేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

సీసీ కెమెరాల ప్రారంభం

వర్ని(చందూర్): చందూరు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సొసైటీ చైర్మన్ అశోక్ మంగళవారం ప్రారంభించారు. నేరాల నియంత్రణలో భాగంగా వర్ని పోలీసుల సూచన మేరకు సొంత ఖర్చులతో బస్టాండ్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు సొసైటీ చైర్మన్ అశోక్ వెల్లడించారు. నేతలు అంబర్ సింగ్, రాంరెడ్డి, శ్రీనివాస్, శివ, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 – సరిపోదా శనివారం (తెలుగు) – 10.25, 2.00, 5.35, 35–చిన్న కథ కాదు – 9.10

స్క్రీన్-2 – ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ (తెలుగు)– 11.00, 2.45, 6.30, 10.15

స్క్రీన్-3 – 35–చిన్న కథ కాదు – 12.00, 3.05, 6.10, ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ – 9.15

స్క్రీన్-4 – సరిపోదా శనివారం– 11.30, 3.05, 6.40, 10.15

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతాపషియన్) నిజామాబాద్

స్క్రీన్-1 35 చిన్నకథ(తెలుగు)–10.10 సరిపోదా శనివారం(తెలుగు)– 12.55, 7.15,10.25

స్క్రీన్-2 గ్రేటెస్ట్(తెలుగు)–10.00,7.10,10.35 35: చిన్నకథ(తెలుగు)–1.30,4.20

స్క్రీన్-3 గ్రేటెస్ట్(తెలుగు)–12.40 4.10 35 చిన్నకథ(తెలుగు)– 7.40 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 35–చిన్నకథ(తెలుగు)–12.30 సరిపోతు శనివారం –3.35,10.30 స్త్రీ–2(హిందీ)–7.10

స్క్రీన్-2 ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్(తెలుగు)– 10.30,2.15,6.00,9.45

స్క్రీన్-3 ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్(తెలుగు)–12.15 35–చిన్నకథ –4.00,7.05,10.10

స్క్రీన్-4 స్త్రీ–2(హిందీ)–1.10 ,4.25,10.15 స్పీడ్–220(తెలుగు)–7.40

లలితామహల్ సరిపోదా శనివారం(తెలుగు)

దేవి ది గోట్(తెలుగు)

నటరాజ్ గబ్బర్‌సింగ్(తెలుగు)

విజయ్ చిన్నకథ (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,200	వెండి (కిలో)	86,500
22 క్యారెట్స్	68,450		

– నిజామాబాద్ బిజినెస్